



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

అంగన్వాడీల ఆగ్రహానికి గురికావద్దు

- సిఐటియు, ఎఐటియుసి నాయకులు పి.నిర్మల, లలితమ్మ - 22వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

అంగన్వాడీల ఆగ్రహానికి గురికాకముందే వారు కోరుతున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని సిఐటియు, ఎఐటియుసి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నా చౌక్ వద్ద అంగన్వాడీల సమ్మె 22వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు సిఐటియు నగర కార్యదర్శి సి హెచ్ సాయి బాబా, ఎఐటియుసి నగర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన సెల్లులు పనికిరావని, పేస్ యాప్‌లను రద్దు చేయాలని, సెల్ ఫోన్‌లకు పూలతో మంత్రాలు చదువుకుంటూ వినూత్నంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, అంగన్‌వాడీల జిల్లా గౌరవ అధ్యక్షులు పి.నిర్మల, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, భారత యువజన పార్టీ బిసి సంఘం నాయకులు గౌతం కృష్ణ యాదవ్, జిల్లా నాయకులు పేరపోగు కళావతి, విజయ సమ్మెకు సంఘీభావం తెలిపారు. లలితమ్మ, పి.నిర్మల మాట్లాడుతూ గత 22 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని ఇలాగే సమ్మె దీర్ఘకాలం కొనసాగితే అంగన్వాడీలతో పాటు అనేక కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రోడ్లపైకి రావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఇటువంటి పరిస్థితి రానీయకుండా జగన్మోహన్ రెడ్డి వెంటనే అంగన్వాడీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి తమ న్యాయమైన డిమాండ్లను అంగీకరించి సమ్మె విరమణ కు కృషి చేయాలని తెలిపారు. ఈ అంగన్వాడి సమ్మె ఉధతమైతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఏమైనా జరిగితే దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమంతట తామే జీతాలు పెంచుకుంటారని అంగన్వాడీల జీతాలు ఎందుకు పెంచరని ప్రశ్నించారు. సిఐటియు నాయకులు కె సుధాకరప్ప, ఎస్.మహమ్మద్, రఫీ జి ఏసు, కె.రామకృష్ణ, ఎం. విజయ రామాంజనేయులు, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు బి. రేణుకమ్మ, మీనాక్షి ,హైమవతి, పరమేశ్వరీ, విజయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, టీచర్లు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కర్నూలులోసెల్ ఫోన్లను చూపుతూ నిరసన తెలుపుతున్న అండన్‌వాడీల నుద్దేశించి మాట్లాడుతున్న పి.నిర్మల

దున్నపోతు కు వినతి పత్రం ఇచ్చి నిరసన

వెల్దుర్తి: వెల్దుర్తి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ 22వ రోజు దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఎస్ చాందిని వరలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయం నుండి ఆంజనేయ స్వామి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీలు సుజాత విజయలక్ష్మి హరిత జయలక్ష్మి వెంకటేశ్వరమ్మ మొదలగువారు పాల్గొన్నారు.

గూడూరు : అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం గూడూరులో సిఐటియు ఆడుదాం ఆంధ్రను వ్యంగంగా కబడ్డీ ఆడి నిరసన తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు అరుణ,సుహాసిని, మద్దమ్మ, ఇందుమతి, సిఐటియు డివిజన్ కార్యదర్శి జే.మోహన్ లు మాట్లాడారు.

పత్తికొండ: పత్తికొండలో సిఐటియు జిల్లా కార్యదర్శి పిఎస్.రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు.



పత్తికొండలో అభ్యుదయగీతాలు ఆలపిస్తున్న కళాకారులు, వేదికపై పిఎస్.రాధాకృష్ణ



వెల్దుర్తిలో దున్నపోతుకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

పింఛన్ల పంపిణీ చేపట్టాలి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద జనవరి నుంచి పెరిగిన పింఛనుకు సంబంధించిన కార్యక్రమాలను మండల స్థాయిలో పక్కాగా చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 3 నుంచి 8 వరకు వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వైఎస్ఆర్ ఆసరా జనవరి 23న, వైఎస్ఆర్ చేయూత ఫిబ్రవరి 5న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' రెండో విడత ప్రారంభమైందని, ఈ కార్యక్రమాన్ని కూడా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే, టోకెన్ జనరేషన్, క్యాంపులకు తీసుకెళ్లడం లాంటి కార్యక్రమాలన్నీ, జగనన్న సురక్ష మొదటి విడతలో లాగానే నిర్వహించాలని తెలిపారు. క్యాంపులు మాత్రం వారానికోసారి నిర్వహించాలని సూచించారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష' రెండో విడత జనవరి నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లాకు వచ్చిన 35,324 ఆరోగ్యశ్రీ కార్డుల్లో ఇప్పటి వరకు కేవలం 6 వేల కార్డులు మాత్రమే పంపిణీ చేసినట్లు తెలిపారు. కోసిగి, ఎమ్మిగనూరు, కోడుమూరు, వెల్దుర్తి, పెద్దకడబూరు, కల్లూరు, మంత్రాలయం, కౌతాళం మండలాల్లో చాలా తక్కువ శాతం పంపిణీ చేశారని చెప్పారు. వీటిని వాలంటీర్ల చేత పంపిణీ చేయించాలని ఎంపిడిఒలను ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రానికీ సచివాలయం కార్యదర్శిని మ్యాపింగ్ చేశామన్నారు. పాలు ఫిజికల్‌గా పంపిణీ చేయడంతో పాటు ఆన్‌లైన్ అథెంటికేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. మ్యాపింగ్ అయిన సచివాలయ కార్యదర్శులు రిజిస్టర్ కావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను దగ్గరలోని పాఠశాలకు మ్యాపింగ్ చేశామని, వేడిగా వండిన భోజనం అంగన్వాడీ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి అన్ని అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం, కంది పప్పు, బాలామృతం, గుడ్లు కూడా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బాధ్యతలన్నీ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు నిర్వహించాలని ఆదేశించారు. జెసి నారపురెడ్డి మౌర్య, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు ఆర్బిట్రేషన్

30 శాతం వరకు పెంచాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఆరు లైన్ల రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా 10 శాతం మాత్రమే పెంచడం ఏమాత్రం సమంజసం కాదని, తక్షణమే 30 శాతం పెంచి పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం బాధిత రైతులతో కలిసి డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.రామకృష్ణ మాట్లాడారు. ఆరు లైన్ల రోడ్డు కోసం రైతుల నుంచి సేకరిస్తున్న భూములు రూ.కోట్ల విలువ చేస్తుంటే తక్కువ పరిహారం ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. దాన్ని వ్యతిరేకిస్తూ గత కొన్ని నెలల నుంచి బాధిత రైతులతో కలిసి పోరాటం చేశామని తెలిపారు. పోరాటంలో భాగంగా బాధిత రైతులతో ఆర్బిటేషన్ దరఖాస్తు చేస్తే న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని చెప్పారు. రైతులకు ఇచ్చిన పరిహారంలో 10 శాతం మాత్రమే పెంచి మరోసారి రైతులను మోసం చేశారని విమర్శించారు. కలెక్టర్ పరిధిలో ఇంకా పెంచడానికి అవకాశం ఉన్నప్పటికీ రైతులపై ఏ మాత్రం కనికరం లేకుండా 10 శాతం మాత్రమే పెంచడం రైతులపై కలెక్టర్‌కు, ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో అర్థమవుతుందని తెలిపారు. కలెక్టర్ మరోసారి ఆలోచించి, వారి పరిధిలో ఎంత ఉందో అంత పూర్తిగా చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. సరైన వర్షాల్లేక రైతులు ఖరీఫ్‌లో పంటలను పూర్తిగా కోల్పోయారని, రబీలో కొద్దిపాటి పంటలు వచ్చాయని తెలిపారు. ఆ పంటలు పూర్తయ్యే వరకు సమయం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఆరు లైన్ల రోడ్డు కోసం భూములు సేకరిస్తున్నామని నోటిఫికేషన్ ఇచ్చినప్పటి నుంచి ఆన్‌లైన్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయని, దాని ద్వారా పరిహారం అందడం లేదని రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించి, ఇంకా పరిహారం రావాల్సిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, సిఐటియు కర్నూలు మండల అధ్యక్షులు హుస్సేనయ్య, రైతుసంఘం ఉల్చాల గ్రామ కార్యదర్శి ఇస్మాయిల్, నాయకులు వెంకటయ్య, లోకన్న, ఉస్మాన్ బాష, మక్బుల్, బాబు, బాధిత రైతులు పాల్గొన్నారు.



డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉరి తాళ్లు వేసుకుని

ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగుల నిరసన

- 14వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు జిల్లా విద్యాశాఖ పరిధిలో పని చేస్తున్న అన్ని మండలాల సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం మంగళవారం 14వ రోజు ఉరి తాళ్లతో నిరసన చేఊపట్టారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ రాజు, కార్యదర్శులు రంగన్న, జిల్లా నాయకులు రఫీ, శంకర్, రమణ, వెంకట్ రాముడు, శివశంకర్, మధు మోహన్, సత్యమ్మ, భాస్కర్, రాజారావు, కెజిబివి సంఘం నాయకులు నాగరత్నమ్మ మాట్లాడారు. ఈ సమ్మెకు టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు మద్దతు తెలిపి మాట్లాడారు. ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరావు మద్దతు తెలిపి మాట్లాడారు. తాము కూడా ఉద్యోగుల వెంట ఎల్లప్పుడూ ఉంటామని తెలిపారు.



నిరసన తెలుపుతున్న ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు

చిన్నారికి నోబుల్ బుక్ రికార్డ్ సర్టిఫికెట్ అందజేత

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

'యంగెస్ట్ ఐడెంటిటీ ఫ్రూట్ క్లాస్ కార్డ్ నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్‌ను కలెక్టర్ డాక్టర్ జి.సృజన మంగళవారం అందజేశారు. ఆదోనికి చెందిన రాకేష్, మమత దంపతులకు జన్మించిన నాలుగు నెలల బాలుడు జైష్ణవ్ పండ్ల పేరు చెబితే వాటికి సంబంధించిన ఫ్రూట్ ఫ్లాష్ షార్ట్ పట్టుకొచ్చి అందజేయడంలో విశిష్టత సాధించాడు. ప్రపంచ స్థాయి విశిష్టత సాధించడంతో ఆ బాలుడు నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు పొందగలిగాడు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు అంజిబాబు బాలుని తల్లిదండ్రులను అభినందించారు.



రాకేష్, మమత దంపతులకు వరల్డ్ బుక్ రికార్డును అందజేస్తున్న కలెక్టర్

ఉద్యోగుల సమస్య పరిష్కారానికి సానుకూలత

ఎస్‌ఎస్‌ఎ పిసి డాక్టర్ కె. వేణుగోపాల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఉన్నతాధికారులు కార్మికులుగా సాను కూలంగా ఉన్నట్లు ఆ శాఖ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.వేణుగోపాల్ వెల్లడించారు. మంగళ వారం తన కార్యాలయంలో సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు , కెజిబివి ఉద్యోగ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. జీతాల పెంపుతో పాటు ఔట్ సోర్సింగులో పనిచేసిన ఉద్యోగులను కాంట్రాక్టు కింద తీసు కునేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డైలీ వేజెస్ కింద పనిచేసే ఉద్యోగులను ఔట్ సోర్సింగ్ కింద నియామకాలు చేపట్టేందుకు ఉన్నతాధి కారులుసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.కెజిబివి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఉద్యోగ ప్రతినిధులను కోరారు. జిసిడిఒ సునీత పాల్గొన్నారు.



సఫ్దర్ హాష్మి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న పిఎన్‌ఎం నాయకులు, కళాకారులు

సఫ్దర్ హాష్మీ ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సఫ్దర్ హాష్మీ ఆశయాలను కొనసాగించాలని ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు రామాంజనేయులు, జిబి. మద్దిలేటి అన్నారు. మంగళవారంకార్మిక కర్షక భవన్‌లో జననాట్యమంచ్ అధ్యక్షులు ప్రజా కళా కారుడు సబ్దర్‌హాష్మి 35వ వర్ధంతి సందర్భంగా కర్నూలు జిల్లా ప్రజానాట్యమండలి అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పిఎన్‌ఎం సీనియర్ కళాకారులు రామాంజనేయులు జిబి.మద్దిలేటి, జిల్లా కార్యదర్శి ఇ.రాజు హాష్మి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ 'సబ్దర్ హాష్మి' 1989- జనవరి 1న ఢిల్లీలో జరుగుతున్న సాధారణ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా సిపిఎం అభ్యర్థి తరపున 'వీధినాటిక' ప్రదర్శిస్తున్న కళా కారులపై విచక్షణ రహితంగా అప్పటి కాంగ్రెస్ వాళ్ళు తమకు వెళ్ళడానికి దారి ఇవ్వలేదని నాటకం ప్రదర్శిస్తున్న కళా కారులపై కాంగ్రెస్ గుండాలు కత్తులతో దాడి చేశారు. ఆ దాడిలో తీవ్రంగా గాయపడిన హాష్మి కోలుకోలేక జనవరి 2న మరణించారన్నారు. పిఎన్‌ఎం జిల్లా కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఒక కళాకారుడు మరణిస్తే 1000 మంది కళాకారులు ఉద్భవిస్తారని ఎక్కడైతే హాస్మీ ని చంపారో అదే స్థలం లోనే అతని భార్య "మలయశ్రీ హాష్మి" జనవరి 4 వ తేదీన "ఆగిపోని నాటిక" ను ప్రదర్శించార అని కొనియాడారు. పి.ఎన్.ఎం. జిల్లా నాయకులు ఎం.లోకేష్,పి. నోమేస్వరి, నాగసుంకన్న, బాలు, రామకృష్ణ, బి.సరిత, సిఐటియు నాయకులు బతుకన్న, రజక సంఘం నాయకులు గురుశేఖర్ పాల్గొన్నారు.

మున్సిపల్ క్లాప్ డ్రైవర్ల భిక్షాటన



కర్నూలు నగరంలో భిక్షాటన చేస్తున్న క్లాప్‌డ్రైవర్లు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ క్లాప్ డ్రైవర్ల సమ్మె 17వ రోజునకొనసాగింది. రెడ్డిఏజెన్సీ, వైసిపి ప్రభుత్వం నిరంకుశత్వాన్ని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్మికులు ప్లేట్లు పట్టుకొని భిక్షాటన చేశారు. మున్సిపల్ ఆఫీసు నుండి చిరంజీవి పార్కు వరకు , సెయింట్ జోసెఫ్ స్కూల్ వరకు రోడ్ల వెంట భిక్షాటన చేశారు. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, ఓల్డ్ సిటీ సిఐటియు నగర అధ్యక్షులు డి.అబ్దుల్ దేశాయి ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. వారు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లు గత 17 రోజులుగా సమ్మె చేస్తూ దశలవారీగా నిరసన తెలుపుతున్నారన్నారు. రెడ్డి ఏజెన్సీకి, వైసిపి ప్రభుత్వానికి, మున్సిపల్ అధికారులకు కనువిప్పు కలగాలని క్లాప్ డ్రైవర్లు ప్లేట్లు పట్టుకొని భిక్షాటన చేస్తున్నారు. గత 12 నెలలుగా జీతాలు ఇవ్వకుండా మమ్మల్ని కడుపు కాలుస్తున్నారని కార్మికులు షాపు యజమానులకు చెబుతుంటే షాపు యజమానులు నెలనెలా మాతో చెత్త పన్ను వసూలు చేస్తున్నారన్నారని, జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని వారు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారంటే రెడ్డిఏజెన్సీ, వైసిపి ప్రభుత్వం ,మున్సిపల్ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారనేది అర్థమవుతున్నదన్నారు. కార్మికులసమస్యలను పరిష్కరించి ఆదుకోకపోతే పోరాటం మరింత ఉగ్రరూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుడు, షామీదు, రాజశేఖర్ సుధాకర్, నవీన్ పరమేశ్, బాబ్జి, రఘు శేఖర్, పాల్గొన్నారు.

తలకిందులుగా నిలబడి మున్సిపల్ నిరసన

గూడూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 8వ రోజు మంగళవారం గూడూరులో తలకిందులుగా నిల్చుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులను, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎనిమిది రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం ఇంత మొండిగా వ్యవహరించడం సిగ్గుచేటని, ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక, వారి సమస్యలు పరిష్కరించలేక రాష్ట్ర ప్రభుత్వం తలకిందులు అయిందని, అందుకే కార్మికులు ఈ విధంగా వినూత్నంగా నిరసన తెలిపారన్నారు. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శాంతన్న, మనోహర్ మ్మ, సూర్య శేఖర్, గుంతన్న, సువర్ణమ్మ, వెంకటేశ్వరమ్మ, కార్మికులు పాల్గొన్నారు.



గూడూరులో తలకిందులుగా నిలబడి నిరసన

మార్క్‌ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు

జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :



జిల్లాలో మార్క్‌ఫెడ్ సంస్థ ద్వారా రైతుల నుండి మార్కెట్ ధరకు కందులు కొనుగోలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా లోని కందుల కొనుగోలు పై జాయింట్ కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మార్క్ఫెడ్ ద్వారా జిల్లాలో కంది పంట సాగు చేసిన రైతుల నుండి కందులను మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు అనగా ఏ రోజు కొనుగోలు రేటు ఆరోజు రైతు భరోసా కేంద్రాల ద్వారా తెలియజేస్తామన్నారు. మార్క్‌ఫెడ్ సంస్థ ద్వారా రైతులకు గోని సంచులు, కళ్ళంలో సంచులను నింపి , లోడింగ్ చేయడానికి అవసరమైన కూలీ చార్జీలు, రవాణా చార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కంది పంట సాగు చేసిన రైతులు నష్టపోకుండా మార్కెట్ రేటు తోనే కందులు కొనుగోలు చేసేలా చూడాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పిఎల్.వరలక్ష్మి, సివిల్ సప్లై డిఎం షర్మిల, మార్క్‌ఫెడ్ డి ఎం రాజు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



ప్రజల తాగునీటి సరఫరా కోసం గ్రామ పంచాయతీ నిధులతో ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు పలు తీర్మానం చేశామని బి.తాండ్రపాడు సర్పంచి ఆకెపోగు జయన్న అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ భవనంలో గ్రామసభను ఇఒఆర్డి అనురాధ, గ్రామ కార్యదర్శి బి.గోపాల్ సమక్షంలో నిర్వహించారు. సర్పంచి జయన్న మాట్లాడుతూ తాగునీటి సరఫరా కోసం ట్రాక్టర్‌ను ఏర్పాటు చేయాలని తీర్మానించామన్నారు. ఆర్‌డిఒ కార్యాలయం కాలనీలో ఇది వరకే 20బోర్లు వేయించామని, దానికి మోటర్లు బిగించి పైపులను వేస్తామన్నారు. ఎస్‌సి కాలనీలో నూతన డ్రైనేజీని మారెమ్మ గుడి నుంచి చర్చి వరకు నిర్మిస్తామన్నారు. బిసికాలని పెద్దమ్మగుడి నుంచి మర్రిమాను వరకు రోడ్డును నిర్మిస్తామన్నారు. ఈ గ్రామ సభకు ముందు సచివాలయం ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపిటిసిలు హనుమంతు, మదిలేటి తోపాటు వార్డు మెంబర్లు జ్యోతి, లక్ష్మీదేవి, షేకున్ బీ, రియాజ్ ఖాన్, కిషోర్ పాల్గొన్నారు.



డాక్టర్ శంకర్ శర్మకు మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న ఫొటో గ్రాఫర్లు

మొక్కలతో శుభాకాంక్షలు అభినందనీయం

సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం అభినందనీయమని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో శ్రీ గురుదత్త పాలి క్లినిక్‌లో కల్లూరు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే బాషా ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకరశర్మకు మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ కల్లూరు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరపున మొక్కలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం అభినందనీయమని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల అవి కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చుకొని మనకు ప్రాణవాయువు ఆక్సిజన్‌ను అందజేస్తున్నాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. విచ్చలవిడిగా చెట్లను నరికి వేయడం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లి ఓజోన్ పొర దెబ్బతిని ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని చెప్పారు. నాటిన మొక్కలు చెట్లుగా పెరగడం వల్ల అందమైన ప్రకృతితో పాటు మానవాళి మనుగడకు అవసరమైన ఆక్సిజన్ అందిస్తాయని చెప్పారు. కల్లూరు ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్కే బాషా, చాంద్ బాష, మద్దిలేటి ,భాస్కర్, ఎల్లగౌడ్, రామకృష్ణ ,సత్య ,చౌదరి పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండరు, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి- సి బెళగల్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒ

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీని సిబెళగల్ ఎంఇఒ జ్యోతి ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎటి.తిమ్మన్న అధ్యక్షతన మంగళవారం మండల యూటిఎఫ్ అధ్యక్షులు హనుమన్న, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు, టిఎలు, డిఎలు,సరెండర్ లీవ్ బకాయిలు, పిఎఫ్‌లు చెల్లించలేని ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. 12వ పిఆర్‌సి అమలు చేసి 30శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఐక్యపోరాటాలకు సిద్ధంగా ఉండాలని నేడు జిల్లా కేంద్రాలలో ధర్నాలు, 9,10 న రాష్ట్ర కేంద్రంలో 36 గంటల ధర్నాలు జయప్రదం చేయాలని కోరారు. జిల్లా కౌన్సిలర్లు అనుమంతు, కిషోర్, సరోజమ్మ, సుధాకర్, కొల్లాయప్ప నవాజ్ బాషా పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు
ఎవరేమీ చేయలేరు : మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి - చిప్పగిరి


కేక్ కట్ చేస్తున్న మంత్రి జయరామ్, డీఎస్పీ

ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు ఎవరెన్ని కుతంత్రాలు, కుట్రలు చేసినా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. మంగళవారం మంత్రి స్వగ్రామమైన గుమ్మనూరులో మంత్రి జయరామ్ ఉన్న సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, పలు మండలాల ఎస్ఐలు, చిప్పగిరి తహశీల్దార్ లక్ష్మీనారాయణ వారి రెవెన్యూ బృందం, ఎంపిడిఒ సివి.కొండయ్య, ఇఒఆర్‌డి బాలన్న పూలమాలలు, పుష్పగుచ్ఛాలు శాలువాలతో సన్మానించారు. మంత్రి సోదరులు నారాయణ స్వామి, దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణకు వచ్చిన వారందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కేక్ కట్ చేసిన అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మరువరని తెలిపారు.

కల్లబొల్లి మాటలతో
ముస్లింలను మభ్య పెడుతున్న ఎమ్మెల్యే

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని


ప్రజలతో మాట్లాడుతున్న గుడిసె ఆది కృష్ణమ్మ

ముస్లిం, మైనార్టీల అభివృద్ధి తన లక్ష్యమంటూ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి కల్లబొల్లి మాటలతో మభ్యపెడుతున్నారని టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె ఆది కృష్ణమ్మ విమర్శించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ కాలనీలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మైనార్టీ కాలనీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. టిజిఎల్ కాలనీ నుంచి మైనార్టీ కాలనీ వరకు కనీసం రోడ్డు కూడా ఏర్పాటు చేయలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. మైనార్టీ కాలనీని అభివృద్ధి చేస్తామని నాలుగు నెలల క్రితం 'గడపగడపకు'లో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి హామీఇచ్చారని గుర్తు చేశారు. ముస్లిం, మైనార్టీ పిల్లలు కనీసం బడికి పోవడానికి కూడా సదుపాయం లేదన్నారు. టిడిపి నాయకులు వడ్డేమాన్ గోపాల్, మురళీకృష్ణ, పట్టణ ముస్లిం, మైనార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మహబూబ్, అల్తాఫ్, షేక్, జిలాన్, ఖాదర్ బాష, సలీం బాష, ముస్తఫా, హైమత్, సైపుల్, రాఘవేంద్ర రెడ్డి, చిరంజీవి, నాగేంద్ర, భరత్ కుమార్, లక్ష్మి కాంత్ రెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

'పులికనుమ నుంచి రబీకి నీరందించాలి'

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పులికనుమ ప్రాజెక్టు నుంచి రబీ సీజన్‌కు సాగునీరు అందించాలని రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు పరమేష్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న డిమాండ్ చేశారు. మంగళవారం వారు ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎల్ఎల్‌సి నుంచి డిసెంబర్ 25న నీటిని నిలిపివేయడంతో సాగునీరు లేక రైతులు నష్టపోతున్నారన్నారు. మిరప, పత్తి, ఉల్లి రైతులు ఇప్పటికే రూ.వేలకు వేలు పెట్టుబడి పెట్టి అప్పుల పాలయ్యారని తెలిపారు. పులికనుమ ప్రాజెక్టులో సాగునీరు పుష్కలంగా ఉందని, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వ్యకాస మండల కార్యదర్శి హనుమంతు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన జయశ్రీకి సన్మానం

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని ముగతి గ్రామానికి చెందిన బోయ గుగ్గరి నరసింహులు కుమార్తె జయశ్రీ ఎస్ఐగా ఎంపిక కావడంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముగతి గ్రామంలో మొట్టమొదటి ఎస్ఐగా మహిళ ఎంపిక కావడం సంతోషకంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచి బాలరాజు, కొండారెడ్డి, తులసిరామ్ యాదవ్, చింతకాయల గోవిందు, దస్తగిరి, మాంత్రిక రాజు, దాసు, నరసన్న, ధను, ఈరన్న పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పుట్టినరోజు వేడుకలు

ఆదోని : ఆదోని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రచార కార్య నిర్వహక కార్యదర్శి బంక తిమ్మప్ప పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని బావాజీపేటలోని తిమ్మప్ప నివాసంలో ఆయనకు పూలమాల, శాలువా వేసి సన్మానించారు. అంతకుముందు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మప్ప మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి గాలి వీస్తోందని, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు.

అంగన్వాడీల సమస్యను పరిష్కరించకపోతే
సమ్మెను ఉధృతం చేస్తాం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్‌బాబు, సిపిఎం జిల్లా నాయకులు రామాంజనేయులు కోరారు. మంగళవారం అంగన్వాడీల సమ్మె 22 రోజులకు చేరుకున్న సందర్భంగా అంగన్వాడీ యూనియన్ (సిఐటియు) ఎమ్మిగనూరు ప్రాజెక్టు నాయకులు గోవర్ధనమ్మ, రూరల్ సెక్రటరీ శైలజ ఆధ్వర్యంలో గోనెగండ్లలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎంపిడిఒ కార్యాలయం ముందు బైఠాయించి, నినాదాలు చేసి నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. దశాబ్దాలుగా పని చేస్తున్న అంగన్వాడీలకు సరైన వేతనం లేక, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అంగన్వాడీలు 22 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ వారిని చర్చలకు ఆహ్వానించి స్నేహపూర్వకంగా వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఆ ప్రయత్నాలు చేయకపోగా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయుల ద్వారా నడపాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీలైనంత త్వరగా ఆహ్వానించి అంగన్వాడీల సమ్మెను విరమింపజేయాలని కోరారు. లేకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు మద్దిలేటి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుమ్మల బాబు హాజరై సంఘీభావం ప్రకటించారు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే కనీస వేతనం అమలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎపి డికెఎస్ జిల్లా కార్యదర్శి కరుణాకర్, అంగన్వాడీ యూనియన్ నాయకులు నీరజ, పుష్పావతి, వరలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, సుమారు 60 మంది పాల్గొన్నారు. **ఆదోని** అంబేద్కర్ విగ్రహం ముందు అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకులు వరలక్ష్మి, సరోజ, జానకి అధ్యక్షతన చేపట్టిన సమ్మె 22వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని మున్సిపల్ రోడ్డుపై ఒంటి కాలుపై నిలబడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్, విజయ్ మాట్లాడారు. అంగన్వాడీలు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా, శారద, ఈరమ్మ పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం 3న చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అంగన్వాడీలు దాక్షాయని, లావణ్య, శ్యామల, ప్రమీల, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు. **ఆలూరు**లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా బర్రె దూడకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి, అంగన్వాడీ నాయకులు జయశ్రీ మాట్లాడారు. అంగన్వాడీలకు సిపిఎం నాయకులు కృష్ణ, మైనా, గోవర్ధన్ మద్దతు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు బాలరంగమ్మ, ప్రభావతి, భారతి, పరిమళ, లక్ష్మి, సరస్వతి, సుజాత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదోని రహదారిపై ఒంటి కాలిపై నిలబడి అంగన్వాడీలు నిరసన చేపట్టారు. సిఐటియు గౌరవాధ్యక్షులు తిక్కన్న, రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయమ్మ, థెరిస్సమ్మ, చిట్టెమ్మ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు. **ఆస్పరి**లో నిరవధిక సమ్మెలో భాగంగా బస్టాండ్ వద్ద రోడ్డుపై ధర్నా చేపట్టారు. సిఐటియు నాయకులు బాలకృష్ణ, రంగస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు ఈరన్న, మురళీ, అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, సరోజమ్మ, ప్రమీలమ్మ, విశ్వకుమారి, విజయలక్ష్మి, రాధమ్మ, బేగం, లత, మొహరిన్, చిట్టెమ్మ, సజీవమ్మ, శ్రీదేవి, గీతా వాణి, నాగమణి, ఛాయాదేవి, రాధా, ధనలక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు.


గోనెగండ్లలో మాట్లాడుతున్న అంజిబాబు


ఆలూరులో దూడకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీల నిరసన

ఘనంగా వహాబ్ పుట్టినరోజు వేడుకలు

- పేద, అనాథ విద్యార్థులకు, వృద్ధులకు అన్నదానం
- వహాబ్‌కు పూలే, అంబేద్కర్ సొసైటీ సభ్యుల సన్మానం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణానికి చెందిన ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు, సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు ప్రిన్స్ వహాబ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం పట్టణంలోని హెచ్‌బిఎస్ కాలనీలో గల పూలే, అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు నరసన్న అధ్యక్షతన, సభ్యులతో కలిసి వహాబ్‌ను శాలువా, పూలమాలలతో సన్మానించారు. పేద, అనాథ పిల్లలకు, బాలబాలికల సంరక్షణ కేంద్రంలోని పిల్లలకు పౌష్టికాహారంతో పాటు పిల్లలకు, వృద్ధులకు పండ్లు, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరసన్న మాట్లాడారు. 25 ఏళ్ల నుంచి సామాజిక సేవలో నిమగ్నమై ప్రిన్స్ వహాబ్ పట్టణ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. పేదలకు, అన్నార్థులకు, అనాథ పిల్లలకు ఎనలేని సేవలు చేశారని, నాటి కళాశాల స్థాయి నుంచి ఆయన సేవలు చూస్తున్నామని కొనియాడారు. మిత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రిన్స్ సేవాసమితి సభ్యులు ఆనంద్, వెంకటేష్, వాసు, రంగస్వామి గౌడ్, స్వరూప్, ఓంకార్, జమీర్, ఖాజా, ప్రభాకర్, ఈశ్వర్, తారక్, నరసింహులు సన్మానించారు. ఈ సందర్భంగా వహాబ్ మాట్లాడారు. తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పూలే, అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ప్రతిభ భారతి, కమిటీ సభ్యులు కె.నాగరాజు, సింగనేటి నరసన్న, వడ్డే తిరుపతన్న, మహానంది, పురుషోత్తం, అర్లప్ప, మాజీ సర్పంచి దాసన్న పాల్గొన్నారు.


వహాబ్‌కు సన్మానం చేస్తున్న సభ్యులు

ఎంఇఒ అవినీతి ఆరోపణలపై విచారణ

- డిప్యూటీ డిఇఒ వెంకటరామిరెడ్డికి తికమక సమాధానాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం, కోసిగి మండలాల ఎంఇఒ మోహినుద్దీన్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో డిప్యూటీ డిఇఒ వెంకటరామిరెడ్డి విచారణ చేపట్టగా తికమక సమాధానాలతో ముగిసింది. విద్యార్థి సంఘాల నాయకుల ఫిర్యాదుతో మంగళవారం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదోని ఎంఇఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. మండల టీం వారికి రూ.5 లక్షలు దాటితే చెక్కుల రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిసీ నేరుగా చెల్లించడం ఏమిటని ఎంఇఒ మోహినుద్దీన్‌ను డిప్యూటీ డిఇఒ వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. తన వ్యక్తిగత ఖాతాలో నిధులు పడడం వల్ల నేరుగా డబ్బు చెల్లించాల్సి వచ్చిందని సమాధానం చెప్పారు. టీచర్స్ ట్రైనింగ్ సమయంలో వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేయకుండా అల్పాహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్పు కదా అని నిలదీశారు. ప్రభుత్వం నుంచి రూ.198 చొప్పున మంజూరయిందని, అవి టీ, కాఫీ, అల్పాహారానికే సరిపోలేదని ఎంఇఒ సమాధానం ఇవ్వడంపై డిప్యూటీ డిఇఒ మండిపడ్డారు. ఉపాధ్యాయులు భోజనాలు వద్దన్నారని రాతపూర్వకంగా సంతకాలు చేయాల్సి ఉండేదని, ఇలాంటి తికమక మాటలు వద్దని హెచ్చరించారు. 5 వాహనాల్లో మెటీరియల్ తరలించి, రికార్డుల్లో మాత్రం 10 వాహనాల్లో తరలించి రూ.1.23 లక్షలు ఖర్చు చేసినట్లు ఆర్‌టిఐ ద్వారా సేకరించిన వివరాలను విద్యార్థి సంఘాల నాయకులు డిప్యూటీ డిఇఒ ముందు ఉంచడంతో తెల్లబోయారు. పుస్తకాలు, బూట్లు, దుస్తులకు సంబంధించిన డబ్బులు సిఆర్‌పిలకు ఏప్రిల్‌లో ఇవ్వాల్సి ఉండగా నవంబర్ వరకు చెల్లించకుండా, ఫిర్యాదు అనంతరం పంపిణీ చేయకుండా స్వాహా చేయడంపై విచారణ చేయగా 'నేనేం పాపం ఎరుగన'ని దాట వేశారు. డిప్యూటీ డిఇఒ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఎంఇఒపై నాలుగు దఫాలుగా విచారణ ఉంటుందని, విచారణలో వెలుగు చూసిన నిజాలను జిల్లా అధికారులకు పంపుతామని తెలిపారు.


విచారణ చేపడుతున్న డిప్యూటీ డిఇఒ

'ఆరోగ్య సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' రెండో విడతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ కోరారు. మంగళవారం మండలంలోని మండగిరి సచివాలయం పరిధిలోని మల్లికార్జున స్కూల్‌లో 'ఆరోగ్య సురక్ష'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, మరోవైపు విద్య, వైద్యం లాంటి వాటికి కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని తెలిపారు. వారానికి రెండ్రోజుల చొప్పున మంగళ, శుక్రవారాల్లో 'ఆరోగ్య సురక్ష'ను నిర్వహిస్తారని చెప్పారు. ప్రతి మండలంలో వారానికి రెండు గ్రామాలు, మున్సిపాలిటీల్లో వారానికి ఒక వార్డు చొప్పున అన్ని ప్రాంతాల్లో చేపట్టేలా శిబిరాలను నిర్వహిస్తారని తెలిపారు. డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ సత్యవతి, స్థానిక వైద్యాధికారులు ఇమ్రాన్, ఫార్మాసిస్ట్ వాసుదేవరెడ్డి, మండగిరి మాజీ సర్పంచి శేషిరెడ్డి, వైసిపి నాయకులు కళ్లపోతుల సురేష్, ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి నాగరాజ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, సూపర్‌వైజర్ సరోజమ్మ, ఎంపిహెచ్‌ఇఒ లక్ష్మీనారాయణ, ఎఎన్‌ఎంలు జయమ్మ, విజయలక్ష్మి, సురేఖ పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలంలోని దేగులపాడు గ్రామంలో సర్పంచి నీలకంఠ అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ప్రభుత్వ వైద్యాధికారులు పార్వతమ్మ, సిహెచ్‌ఒ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కర్నూలు నుంచి వచ్చిన స్పెషలిస్ట్ డాక్టర్లు జయలక్ష్మి దేవి, విద్యాసాగర్, సులోచనలు 403 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఎంపిడిఒ కొండయ్య, ఇఒఆర్‌డి బాలన్న పాల్గొన్నారు. **ఆస్పరి**లో పంచాయతీ కార్యదర్శి జంపల నాయక్ అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రత్యేకాధికారి బాల మురళీకృష్ణ హాజరయ్యారు. సర్పంచి మూలింటి రాధమ్మ, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర మాట్లాడారు. అనంతరం 303 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి అద్దాలు, ఉచితంగా మందులు అందజేశారు. స్పెషలిస్ట్ డాక్టర్ రోహిత్, బాలాజీ, డాక్టర్ రఘురాం రెడ్డి, బాలకృష్ణ, దుర్గాబాయి, మంజుల, పంచాయతీ బిల్ కలెక్టర్ రామకృష్ణ, వైసిపి నాయకులు తిమ్మప్ప, ప్రకాష్ పాల్గొన్నారు.


ఆదోనిలో మందుల అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది


ఆస్పరిలో పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచి


చిప్పగిరిలో పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

జగన్ పాలనలో గ్రామ స్వరాజ్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కౌతాళం

మహాత్మ గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎరిగేరి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. గ్రామంలో నీటి సమస్య ఉందని తన దృష్టికి తీసుకురావడంతో సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సతీమణి జయమ్మ, కుమార్తె ప్రియాంక, సర్పంచి గోవిందు, వైసిపి నాయకులు నీలకంఠ రెడ్డి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 8వ రోజుకు చేరింది. పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో మున్సిపల్ కార్మికులు కళ్లకు నల్లగుడ్డ కట్టుకుని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అంజిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సి.గోవిందు, బి.రాముడు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి రాజు, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు ఇస్మాయిల్, నాగరాజు, సాల్మన్ మాట్లాడారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్సులు ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, చివరి జీవితంలో సగం పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని కోరారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం భయపెట్టే ధోరణి అవలంభించడం సరికాదన్నారు. ఇప్పటికైనా చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమ్మెకు రైతు సంఘం నాయకులు అబ్దుల్లా మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మునీంద్ర, వీరేష్, ఖాజా, జిలాని, భీముడు, ఈరన్న, దేవదాసు, హుస్సేన్‌బీ, శైలజ పాల్గొన్నారు. **ఆదోని**లోని పంప్‌హౌస్ వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న మాట్లాడారు. పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్ పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో రాస్తారోకో నిర్వహిస్తున్న కార్మికులు

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - నందవరం

ప్రతి క్రీడాకారుడూ గెలుపోటములను సమానంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. మంగళవారం నందవరం ఎస్సీ కాలనీలో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా, మాజీ మంత్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జీ మాధవరావు దేశాయి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడారు. ప్రతి జట్టుకూ గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా చూసినప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ గ్రామంలోనూ, ఎక్కడా మైదానాలను ఏర్పాటు చేయకుండా 'ఆడుదాం ఆంధ్ర' అంటూ యువతను మభ్యపెడుతున్నారని విమర్శించారు. యువత ఒకసారి ఆలోచించి, క్రీడాభివృద్ధికి కృషి చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం గెలుపొందిన ఎమ్మిగనూరు కంచుకోట లయన్స్ జట్టు మొదటి బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి నందవరం పరక్రమ శాలి జట్టుకు రూ.20 వేలు అందజేశారు. టిడిపి నాయకులు రఘుమూర్తి స్వామి, చిన్న రాముడు, జబ్బర్, గోపాల్, గజేంద్ర రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, దావీదు పాల్గొన్నారు.


బహుమతులు అందిస్తున్న బీవీ

నేడు శ్రీచిదానంద అవధూత
ముఖద్వారం ప్రారంభం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దహరివాణం గ్రామంలోని బస్టాండ్‌లో నూతనంగా నిర్మించిన శ్రీచిదానంద అవధూత ఆలయంలో బుధవారం ముఖద్వారం, కలశ ప్రతిష్టాపన చేపట్టనున్నట్లు సర్పంచి హెచ్.రాము, గ్రామస్తులు రాఘవేంద్ర ఆచారి, ఆదినారాయణ రెడ్డి, మెడికల్ నాగరాజ్, హనుమంతప్ప, బసవరాజు, నాగరాజ్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. శ్రీచిదానంద అవధూత జన్మస్థలమైన పెద్దహరివాణంలో ముఖద్వారం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే రాయచోటి రామయ్య, టిడిపి నాయకులు మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు హాజరవుతున్నారని చెప్పారు. అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఈరప్ప, బిపి.వీరేష్, బజారప్ప, లింగన్న, సంతోష్, మీసేవ నాగరాజ్ తెలిపారు.

'ఆడుదాం ఆంధ్ర' సరే...
జాబులెక్కడ జగన్..?

- టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య

ప్రజాశక్తి - హొళగుంద

'ఆడుదాం ఆంధ్ర' సరే, జాబులెక్కడ జగన్ గారు' అంటూ టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ప్రశ్నించారు. మంగళవారం హొళగుందలోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రతేడాది జనవరి 1 నాటికి నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులకు మాట ఇచ్చారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగం కల్పించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ హామీలిచ్చి మోసం చేయడంతో ఒక్క నిరుద్యోగులకే కాకుండా అంగన్వాడీలు, ఆశాలు, పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళన బాట పట్టారని తెలిపారు. **హాలహర్వి**లోని టిడిపి కార్యాలయంలో మండల నాయకులు కురువ తిప్పే స్వామి మాట్లాడారు.


డాక్టర్ తిప్పయ్య


తిప్పేస్వామి

ఆదోని గడ్డ.. ఎమ్మెల్యే సాయి అడ్డా

- వైసిపి జిల్లా కార్యదర్శి మధుసూదనశర్మ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



ఆదోని గడ్డపై గెలవడం తమ నాయకులు వై.సాయిప్రసాద్ రెడ్డికి, వారి కుటుంబానికి మాత్రమే సాధ్యమని వైసిపి జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఎల్లో మీడియా ఆదోని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి విష ప్రచారం మొదలు పెట్టిందని తెలిపారు. 'ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి టికెట్ గోవిందా' అంటూ ఎల్లో మీడియా, ఓ కులం ప్రచారం చేస్తోందని చెప్పారు. ఇలాంటి విష ప్రచారం చేయడం మీడియాకు మంచిది కాదని తెలిపారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ప్రపంచంలో ఏ మూల, ఏం జరుగుతుందో తెలుసుకోవాలని ప్రజలు నమ్మకంతో పేపర్లు, న్యూస్ ఛానెల్స్ చూస్తున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని ఛానెళ్లు తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నాయని, అలాంటి ఛానెళ్ల ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఆదోనిలో నాయకత్వం లేక గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ బలహీన పడిన టిడిపిని పైకి లేపడానికి ఎల్లో మీడియా నానా అగచాట్లు పడుతోందని విమర్శించారు. ఆదోనిలో ముస్లిం, మైనారిటీ సోదరులతో పాటు అన్ని కులాల వారు ఏకపక్షంగా సాయిప్రసాద్ రెడ్డికి అండగా ఉండడాన్ని జీర్ణించుకోని ఎల్లో పార్టీ, ఎల్లో మీడియా విష ప్రచారం మొదలుపెట్టిందని తెలిపారు. ఇలాంటి అబద్ధపు వార్తలను ప్రసారం చేయడం మానుకుని ఉన్నది ఉన్నట్లు చూపించి గౌరవం కాపాడుకోవాలని హితవు పలికారు.

తిక్కారెడ్డి దృష్టికి తాగునీటి సమస్య

- టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తాం
- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని చెట్నిహల్లి గ్రామంలో మూడు నెలలుగా తాగునీటి సమస్య ఉందని కాలనీ వాసులు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం మండలంలోని చెట్నిహల్లి గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల అమలుపై వివరించారు. గ్రామ చావిడి సమీపంలో ఉన్న వారు నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లా రెడ్డి, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, చిన్న సుంకప్ప, వట్టేప్ప గారి నరసింహ, స్థానిక నాయకులు తిక్కస్వామి గౌడ్, ఈరన్న, లక్ష్మయ్య, బి.నాగరాజు, రవి, ఏసు, ఈరన్న పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

సృజనాత్మకతను వెలికి తీసేందుకే ముగ్గుల పోటీలు


- ఆవోపా పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్

ప్రజాశక్తి - ఆదోని

సృజనాత్మకతను వెలికి తీసేందుకే మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఆవోపా పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) మహిళ విభాగం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం సహకారంతో మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చేపట్టిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించందని చెప్పారు. పట్టణానికి చెందిన 135 మంది మహిళలు, బాలికలు ఎంతో ఆసక్తిగా, ఓర్పుగా ముగ్గులు వేసి వేదికను రంగుల హరివిల్లుగా మార్చారని తెలిపారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. దాతలుగా వ్యవహరించిన వంకదారి శ్రీనాథ్ గుప్తా, మమతాశ్రీ, టిజి.ఆనంద్, జిల్లా ఆర్యవైశ్య సంఘానికి, నిర్వాహకులైన డైమండ్ రఘులకు, వేదికను, మైదానాన్ని ఇచ్చినందుకు, ఎన్నో రకాల సహాయం అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఆర్.రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ నిర్ణేతగా ఆవోపా మహిళా విభాగం, జిల్లా ఆర్యవైశ్య మహిళా మండలి వ్యవహరించి విజేతలను ప్రకటించారని, ఆవోపా మహిళా విభాగ్ కార్యదర్శి మమతాశ్రీ తెలిపారు. ముఖ్య అతిథులుగా శ్రీకాకుబాల్ నగేష్, సువర్ణ, సరస్వతి, డాక్టర్ వినీత, ప్రతాప్ ఈరన్న శెట్టి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఆవోపా మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సంగీత మమతాశ్రీ, ట్రెజరర్ బిందు, ఆవోపా కార్యదర్శి మిరియాల శ్రీధర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, యూనివర్సిటీ సభ్యులు రాము, వెంకటేష్, లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మన్ ప్రసాద్, అధ్యక్షులు మల్లారెడ్డి, ఆర్యవైశ్య మహిళా మండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వినీత, రుక్మిణి, జిల్లా సంఘం అధ్యక్షులు బద్రి, వినోద్ పాల్గొన్నారు.


బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు





ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

దున్నపోతుకు వినతులు..

- 22వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె - నంద్యాలలో పొర్లు దండాలు పెడుతూ.. - మహానందిలో కోలాటం ఆడుతూ..
- ఆత్మకూరులో అర్ధనారీశ్వరుని వేషధారణ వ్యక్తికి వినతి.. - పాములపాడులో ఆర్‌టి బస్సు అద్దాలు తుడుస్తూ నిరసన

నంద్యాల జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మెలో భాగంగా 22వ రోజు మంగళవారం వివిధ రూపాల్లో నిరసన తెలియజేశారు. నంద్యాల జిల్లా కేంద్రంలో అంగన్వాడీలు పొర్లుదండాలు పెడుతూ, పాములపాడులో 22 సంఖ్యలో ఆకారంలో కూర్చుని, ఆర్‌టిసి బస్సు అద్దాలు తుడుస్తూ, దున్నపోతుకు వినతి అందజేసి నిరసన తెలిపారు. మహానంది కోలటాలు ఆడుతూ, పాణ్యంలో ఎంపిడిఓ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకూ సైకిల్ తొక్కుతూ, పగిడ్యాల, చాగలమర్రి, కొత్తపల్లిలో దున్నపోతుకు వినతులు అందజేసి నిరసన తెలిపారు. ఆత్మకూరులో అర్ధనారీశ్వరుని వేషధారణలో ఉన్న వ్యక్తికి వినతి అందజేశారు.

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మల మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు, గ్రాడ్యూటీ పెంచాలని, రాజకీయ జోక్యం నివారించాలని డిమాండ్ చేశారు. యాప్‌ల పేరుతో అంగన్వాడీలపై పని భారం పెరగడంతో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు సరైన సేవలు అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 22 రోజులుగా నిరవధిక నిరాహారదీక్షలు చేస్తున్నా, మహిళలని కనీసం ఆలోచించకుండా మొద్దు నిద్ర నటిస్తున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే **మిగతా 6వ పేజీలో...**



ఆత్మకూరులో దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



నంద్యాలలో పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

రైతు సంక్షేమమే ధ్యేయం : గంగుల

- జొన్న పంటకు మద్దతు ధరపై రైతులతో అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రైతన్నల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర జల వనరుల శాఖ గౌరవ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్‌లో మంగళవారం జొన్న పంటకు మద్దతు ధరపై రైతులతో అవగాహన కార్యక్రమం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రెండు వారాల లోపల రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేదన్నారు. ప్రస్తుతం జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా ప్రభుత్వ ఖాతా నుండి 24 గంటల లోపలనే విక్రయించిన రైతు ఖాతాలో నగదు జమ అవుతుందన్నారు. గతంలో లాగా జాప్యం ఉండదన్నారు. రైతులు జొన్నల కొనుగోలును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జొన్నల కొనుగోలుకు సంబంధించి ఏ సమస్య ఉన్నా సంబంధిత వ్యవసాయ అధికారులకు, సిబ్బందికి తెలియజేసి పరిష్కారాన్ని పొందాలని రైతులకు సూచించారు. సమస్య తీవ్రంగా ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందిస్తామని చెప్పారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే జొన్న పంటను విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రాజు, తాసిల్దార్ హరినాథ్ రావు, డిటి రాజీవ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఆళ్లగడ్డ, చాగలమర్రి ఎంపిపిలు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, వీరభద్రుడు, ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, దొర్నిపాడు ఏఓ సునీత, మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, ప్రవీణ్, కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలం చిన్నకంబలూరు గ్రామానికి చెందిన రైతు నాగప్రసాద్ (40) అప్పుల బాధ తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. రైతు నాగప్రసాద్‌కు సొంతం పొలం 69 సెంట్లు ఉంది. దీనికి తోడు 2 ఎకరాల 80 సెంట్లు పొలం కౌలుకు తీసుకున్నాడు. వ్యవసాయానికి తోడు సాయంత్రం పూట గ్రామంలో తోపుడు బండిపై బజ్జీలు వేసూ చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవారు. కౌలు పొలంతో పాటు సొంత పొలంలో గత మూడేళ్లుగా సాగు చేసిన వరి పంటలో నష్టాలు రావడంతో పంటల సాగు కోసం చేసిన అప్పులు రూ. 4 లక్షల 60 వేలు చేరుకున్నాయి. అప్పులు ఎలా తీర్చాలోనని తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న నాగ ప్రసాద్‌ను కుటుంబ సభ్యులు గమనించి వెంటనే నంద్యాల వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. నాగప్రసాద్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రైతు నాగ ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రామచంద్రుడు, తెలుగు యువత ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డిలు డిమాండ్ చేశారు.

మృతి చెందిన రైతు నాగ ప్రసాద్



రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు

బొజ్జ దశరథరామిరెడ్డి అరెస్ట్

- కోర్టులో హాజరు.. 10 రోజులు జుడీషియల్ రిమాండ్ - సబ్ జైలుకు తరలింపు
- పోలీసు వాహనాన్ని అడ్డుకున్న రైతు సంఘం నాయకులు
- ఏడేళ్ల క్రితం కేసుకు సంబంధించి అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

రాయలసీమ వాసుల డిమాండ్ సిద్దేశ్వరం అలుగు ఏర్పాటు కోసం ఏడు సంవత్సరాల క్రితం రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామి రెడ్డి ఆధ్వర్యంలో సిద్దేశ్వరం అలుగు దగ్గర చేపట్టిన సందర్భంగా పెట్టిన కేసులో మంగళవారం ఆయనను ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. ఆయనను పోలీసులు ఆత్మకూరు కోర్టులో హాజరు పరిచారు. ఆత్మకూరు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బొజ్జా దశరథరామిరెడ్డికి పది రోజులు జుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో పోలీసులు దశరథరామిరెడ్డిని కస్టడీలోకి తీసుకుని నందికొట్కూరు సబ్ జైలుకు తరలించారు. అంతకుముందు ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్‌ల ఆధ్వర్యంలో రైతులు, రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు, రైతులు పోలీసు వాహనానికి అడ్డుపడ్డారు. ప్లే కార్డులు ప్రదర్శిస్తూ బొజ్జ దశరథరామిరెడ్డి రాయలసీమకు సాగు, తాగునీరు అడిగితే అరెస్ట్ చేయడం అన్యాయమని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పోలీసులు రైతులను అతికష్టం మీద పక్కకు నెట్టివేసి దశరథరామిరెడ్డిని నందికొట్కూరు సబ్ జైలుకు తరలించారు.



బొజ్జ దశరథరామిరెడ్డిని సబ్ జైలుకు తరలించడాన్ని అడ్డుకుంటున్న రైతు సంఘం నాయకులు

రైతు సంఘం ఆధ్వర్యంలో రహదారిపై నిరసన

వెలుగోడు : బొజ్జ దశరథ రామిరెడ్డిని అరెస్ట్ చేయడం అన్యాయమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సీనియర్ నాయకులు యాదాటి నాగేంద్రుడు ఖండించారు. నంద్యాల నుండి వెలుగోడు మీదుగా బొజ్జ దశరథ రామిరెడ్డిని పోలీసు వాహనంలో తరలించే సమయంలో రైతు సంఘం వెలుగోడు నాయకులు ఉదారు రామలింగేశ్వర రెడ్డి, నసిరుల్లా ఖాన్, ముక్కమల్ల భాస్కర్ రెడ్డి, రాఘవరావు సుమారు 20 మంది రైతులతో కలిసి రహదారిపై నిరసన వ్యక్తం చేశారు.

బొజ్జ దశరథ రామిరెడ్డి అరెస్టు అక్రమం

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాయలసీమ సాగునీటి సాధన సమితి, రైతు ఉద్యమ నాయకులు బొజ్జ దశరథ రామిరెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ తరలించి, అక్కడి నుండి కోర్టుకు తరలించడాన్ని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎప్పుడో ఏడు సంవత్సరాల క్రితం సిద్దేశ్వరం అలుగు దగ్గర చేసిన ఆందోళన సందర్భంగా పెట్టిన కేసులను తిరగదోడి ఈ రోజు అరెస్టు చేయడాన్ని అన్యాయమన్నారు. రాయలసీమ ప్రజల డిమాండ్ సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని అనేక సంవత్సరాలుగా రాజకీయ పార్టీలు, రాయలసీమ సాధన సమితి పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోగా, చేసిన ఆందోళనపైన అక్రమంగా కేసులు పెట్టి, వాటిని తిరగదోడి అక్రమ కేసును బనాయించడాన్ని రైతులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు.రాయలసీమ ప్రాంతం నుండి ముఖ్యమంత్రిగా అయిన జగన్ తరాయలసీమ ప్రాంత నీటి సమస్యపైన ఆందోళనలు చేస్తే అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో రైతులపై ఈ రకమైన దాడికి జగన్ ప్రభుత్వం అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వెంటనే బొజ్జా దశరథ రామిరెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మెడలో ఉరి తాళ్లతో ఎస్ఎస్ఎ ఉద్యోగులు నిరసన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసూ ఎస్-ఎస్ఎ ఉద్యోగులు మంగళవారం నంద్యాలలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట మెడలో ఉరితాళ్లతో నిరసన తెలియజేశారు. తమ సమస్యలు పరిష్కారం కాకుంటే తమ గతి ఇంతేనంటూ సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపైన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె 14వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.నాగరాజు మాట్లాడుతూ కెజిబివిలలో పని చేస్తున్న ఉద్యోగులకు జీవో 24, 40, 5ల ప్రకారం ఎంటిఎస్ అమలు చేయాలని, అందులో పని చేస్తున్న టీచర్‌లను రెగ్యులర్ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు



భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలకు కనెక్టింగ్ రహదారులు, సీసీ రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజ్ వ్యవస్థ కల్పించడంలో ఎమ్మెల్యే కాటసాని దారుణంగా విఫలమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి కోవెలకుంట్ల మండల అధ్యక్షులు అమడాల మద్దిలేటి, నాయకులు పొట్టిపాటి సుబ్బారెడ్డి, పేరా శ్రీధర్ రెడ్డి, ఏవి సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, నరసింహ రెడ్డి, పార్థసారథి రెడ్డి, హుస్సేన్ బాషా, హుస్సేన్, జయబాబు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని కోటకొండ గ్రామంలో ఎంపీయుపిఎస్ పాఠశాలలో ఎస్టియు 2024 క్యాలెండర్, డైరీని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మి, సర్పంచ్ డేగాని వెంకటేష్‌లు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా నాయకులు టి.సుబ్బయ్య, పాఠశాల హెచ్ఎం మధుసూదనరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సావిత్రి, నాగలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

పునరావాసం కల్పించాకే ఖాళీ చేయించాలి

- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి - టిడిపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బొగ్గులైన్ వాసులకు ప్రత్యామ్నాయంగా పునరావాసం కల్పించిన తర్వాతే వారిని అక్కడి నుండి ఖాళీ చేయించాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. బొగ్గులైన్ ఖాళీ చేయాలని అధికారులు డెడ్‌లైన్ ఇవ్వడంతో బాధితులతో కలిసి భూమా జిల్లా కలెక్టర్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల 3న బొగ్గులైన్ వాసులను ఖాళీ చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంను ఆపాలని, పునరావాసం కల్పించి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి, ఇంకా కొంత మందికి పట్టాలు రాని వారికి పట్టాలు మంజూరు చేసి లోన్స్ మంజూరు చేయించి తర్వాతనే వారిని తరలించాలని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. బొగ్గులైన్ నివాసితులకి అన్ని విధాలుగా టిడిపి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి జెవి మనోహర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి, రాంపల్లె రామిరెడ్డి, జయ ప్రకాష్, అమిదెల చందు, మద్దిలేటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు టిడిపి నాయకులు వినతి : బొగ్గులైన్ ప్రాంత వాసులకు పునారవాసం కల్పించాకే ఖాళీ చేయించాలని జిల్లా కలెక్టర్‌కు టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. టిడిపి నేతలు మాట్లాడుతూ బొగ్గులైన్ వాసులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే హై కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి, నంద్యాల ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, న్యాయవాది తులసిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మిద్దె హుస్సేనీ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



బొగ్గులైన్ వాసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

వరల్డ్ విజన్ కార్యక్రమాలు అభినందనీయం : సిఐ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

బాల బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత కోసం వరల్డ్ విజన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని మధుమణి డాక్టర్ కాన్ఫరెన్స్‌లో వరల్డ్ విజన్ ఇండియా ఆధ్వర్యంలో యాన్యువల్ ఈవెంట్ ప్రోగ్రాం ద్వారా అయ్యలూరు గ్రామం నుండి 150 మంది బాలబాలికలకు సిఐ చేతుల మీదుగా స్టీల్ గిఫ్ట్ అందజేశారు. సిఐ మాట్లాడుతూ వరల్డ్ విజన్ 15 గ్రామాల్లో పిల్లల ఆరోగ్యం, విద్య, భద్రతకు సంబంధించి పలు కార్యక్రమంలో చేస్తుండడం హర్షించదగ్గ విషయమన్నారు. వరల్డ్ విజన్ సంస్థ ప్రాజెక్ట్ అధికారి తిరుపతి రావు మాట్లాడుతూ వరల్డ్ విజన్ ఇండియా ఆధ్వర్యంలో యాన్యువల్ ఈవెంట్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ దాశరధి, గ్రామ పెద్ద బసవేశ్వర్ రెడ్డి అయ్యలూరు, టీచర్ హుస్సేన్ రెడ్డి, వాలంటీర్స్ పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న నంద్యాల టూ టౌన్ సిఐ ప్రభాకర్ రెడ్డి

కష్టపడే నాయకుడు సిఎం జగన్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలోని విఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు 3 వేల రూపాయల పెన్షన్‌ను మెగా చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం కష్టపడే ముఖ్యమంత్రిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సయ్యదున్నిసా బేగం, ఇఒఆర్‌డి రాధిక రెడ్డి, వైసిపి నాయకులు కర్రా హర్షవర్ధన్ రెడ్డి, జెడ్పీటీసీ గుద్దేటి వెంకట లక్ష్మమ్మ, ఎంపీపీ భీమీరెడ్డి రమాదేవి, వైస్ ఎంపీపీ షాజహాన్, కోవెలకుంట్ల పట్టణ సర్పంచి మెట్ల సరళ, ఉప సర్పంచ్ జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ బివి నాగార్జున రెడ్డి, మండల కార్యదర్శి సప్తగిరి నాగేశ్వర రెడ్డి, ఎన్జీవోల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణా రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అక్బర్ బాషా, కో ఆప్షన్ మెంబర్ దిల్క్ బాషా, మండల గ్రామ సచివాలయం కన్వీనర్ లాయర్ మధు సూదన్ రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఎల్‌వి సుధాకర్ రెడ్డి, లోకేశ్వర రెడ్డి, చిక్కెపల్లి ప్రసాద్ రెడ్డి, ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస నాయక్, దశరథ రామిరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్లలోని శ్రీ సాయి సదన్ కళ్యాణ మండపంలో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయికృష్ణ, ఎంపీపీ కారపాకుల నాగవేణి, మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ మొలక రాజారెడ్డి, వైస్ ఎంపీపీ దస్తగిరి, వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షుడు పెరం సత్యనారాయణరెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, నరసింహుడు, ఈశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తోట మహేశ్వర్ రెడ్డి, పెద్దిరెడ్డి, లక్ష్మీరెడ్డి, బీగాల వెంకట సుబ్బయ్య, నందిపాడు గుర్రెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు. **సంజామల :** వచ్చే ఎన్నికలలో వైసిపిని మరొక్కసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. సంజామలలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. మండలంలో 5339 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని, వారికి రూ. 3 వేల ప్రకారం పింఛన్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఎంపీపీ రమాదేవి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, ఆకుమల్ల నాగేశ్వర్రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

వైసిపి నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - బనగానపల్లె

నియోజకవర్గంలోని కోయిలకుంట్ల పట్టణంలోని పాత గాయత్రి స్కూల్ కాలనీకి చెందిన వైసిపి నాయకులు సంఘం శంకర్ రెడ్డిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. శంకర్ రెడ్డి అనారోగ్య కారణాలతో నంద్యాల ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాష్ట్రంలో ఉన్న వడ్డెరలను ప్రభుత్వం గుర్తించి ఎస్టి జాబితాలో చేర్చాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలోనైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వడ్డెర్లపై కనికరం చూపించి ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు చక్రిధర్, మహానంది అన్నదాన అధ్యక్షులు వెంకటేశ్వర శేషగిరి, చల్లా మద్దిలేటి, రామాంజనేయులు, వడ్డే గోపాలు, వడ్డె జనార్ధన్, వడ్డే భాస్కర్‌లు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు శాంతిరాం విద్యార్థి

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సి.శ్రీనివాసరెడ్డి హ్యాండ్ బాల్ జాతీయ జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత నెల 31న పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో జరిగిన హ్యాండ్ బాల్ జాతీయ జట్టు ఎంపిక పోటీలలో శ్రీనివాస్ రెడ్డి ప్రతిభ చాటి ఎంపికైనట్టు చెప్పారు. ఈ విద్యార్థి కేరళలోని కొట్టాయం ఎంజి యూనివర్సిటీలో జరిగే జాతీయస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ ఫోటోలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల ఎండి శివరాం అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఓడి ఫరూక్, ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.



అభినందిస్తున్న ప్రిన్సిపల్, హెచ్ఒడి



పనులను సమీక్షిస్తున్న మంత్రి బుగ్గన, చిత్రంలో ఎంపి తదితరులు

కళాశాల నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని గోరుమానుకొండ సమీపంలో రూ.36 కోట్లతో నిర్మాణం చేపడుతున్న బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, నాలుగు కోట్లతో నిర్మిస్తున్న ఐటిఐ, ఎంఎస్ఎంఈ సెంటర్ నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరితగతిన పూర్తి చేసి తుదిమెరుగులు దిద్ది పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మరో 15 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన అన్ని అభివృద్ధి పనులను పూర్తిచేసేలా ఆర్థిక మంత్రి గడువు నిర్దేశించారు. పాలిటెక్నిక్ కాలేజ్ నాథ్ బలవంతుల నిర్మాణ ఆక్షతలు విషయంలో మంత్రి ప్రత్యేక చొరవను ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యకు సంబంధించిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయి తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఏపీ ప్రతాపరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా 8వ రోజు మంగళవారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్, కర్నూలు జిల్లా కార్యదర్శి గోపాల్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను, అసెంబ్లీలో చెప్పిన మాటలను నెరవేర్చాలని, స్కిల్డ్, సెమి స్కిల్డ్, వేతనాలను జీవో నెంబర్ 7 ప్రకారం అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలన్నారు. అన్ని డిమాండ్ల సాధనకు జరుగుతున్న చర్చలలో ప్రభుత్వం ముందుకు రావాలని, లేకుంటే నిరవధిక సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ కార్యదర్శి భాస్కరా చారి, నాయకులు రామకృష్ణ, ఆదామ, రామాంజనేయులు, నాగేశ్వరరావు, సిద్దయ్య, కార్మికులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, గొడుగురాజు, జోసెఫ్, పెద్ద నాగరాజులు అన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర 8వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయన అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు



నంద్యాల కలెక్టరేట్ : కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న కార్మికులు



డోన్ : దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

పూర్తి కావస్తున్న ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు సిఐటియు నాయకులు ఇస్మాయిల్, సుధాకర్, రవీంద్ర, ప్రసాద్, తిమయ్య, నాగన్న, మోహన్, సురేష్, దానమయ్య, రవి, రూతమ్మ, జీవరత్నమ్మ, మణెమ్మ, సుగుణమ్మ, కుమారి, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు. **అంగన్వాడీల మద్దతు :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు మంజుల, లక్ష్మీదేవి, సుధారాణి, అంగన్వాడీ కార్యకర్తలు మద్దతు తెలియజేశారు. **నందికొట్కూరు టౌన్ :** అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కార్మికులు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, సిఐటియు టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా సహాయ కార్యదర్శి పక్కిర్ వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 7 ప్రకారం స్కిల్ సెమి స్కిల్ వేతనాలు అమలు చేయాలి, పిఎఫ్ తదితర డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు భాస్కర్, నాగేశ్వరరావు, విజయకుమార్, నాగన్న అశోక్, వెంకటరమణ, గురుమూర్తి, చిన్న స్వాములు, బాబు సల్లాది భాస్కర్, భాగ లక్ష్మమ్మ, సుశాంతమ్మ, చంద్రశేఖర్, నాగమ్మ, ప్రతాప్, హరికృష్ణ, డ్రైవర్ నాగన్న, అబ్దుల్, బాష, చాంద్ బాషా, మహేష్, సర్వర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని దీక్ష కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మండల అధ్యక్ష కార్యదర్శులు పి.రామాంజనేయులు, ఎవి. భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్ మాట్లాడారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరి వల్ల మున్సిపల్ కార్మికులకు నూతన సంవత్సరం పస్తులతో, కష్టాలతో ప్రారంభం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప, అధ్యక్ష, ఉపాధ్యక్షులు గోవిందు,పెద్ద ఎల్లయ్య, ఏసు,హైమారావు, దేవదానం, ఆవులయ్య, రంగనాయకులమ్మ, రామాంజనమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రకటించారు.



డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరణ చేస్తున్న అధికారులు

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పాములపాడు

యూటీఎఫ్ డైరీని, క్యాలెండర్లను పాములపాడు ఎంఇఒ–1 బాలాజీ నాయక్, ఎంఇఒ -2 సుభాషిణిలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యుటి ఎఫ్ నాయకులు సుధాకర్, విజయ్‌లు మాట్లాడుతూ ప్రాథమిక విద్యారంగం పట్ల ప్రభుత్వ వైఖరి మార్చు కోవాలని, 3,4,5 తరగతుల విలీనం ఆపాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ ఆర్థిక బకాయిలను వెంటనే మంజూరు చేయాలని అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజా హుస్సేన్,ప్రేమ రాజు, శివరాం, వెంకటేశ్వర్లు, నిజాముద్దీన్, గోవిందు, మధుసూధన్, కలీముల్లా, ఎం ఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె వెలుగు ప్రయాణికులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-డోన్

డోన్ నుంచి కర్నూలుకు డిసెంబర్ 16 నుంచి 31వ తేదీ వరకు పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు బహుమతులను అందించి నట్లు డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ తెలిపారు. మంగళవారం డోన్ పట్టణం లోని ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో ముగ్గురు గిఫ్ట్ స్కీం విజేతలకు బహుమతుల ను డిపో మేనేజర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ నుండి కర్నూలు పల్లె వెలుగు బస్సుల యందు ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ నందు ప్రయాణికులు తమ టికెట్ వెనకాల వారి పేరు ఫోన్ నెంబరు రాసి గిఫ్ట్ బాక్స్ నందు వేసిన వారికి జనవరి 2 తేదిన డ్రా తీయడం జరిగిందని, అందులో భాగంగా గిఫ్ట్ బాక్స్ స్కీములో ఎంపికైన ముగ్గురు ప్రయాణికులు మొదటి బహుమతి గా నేలతలమర్రి కి చెందిన ఇ.రంగస్వామికి, రెండవ బహుమతిగా కర్నూలు సంతోస్ నగర్ కు చెందిన టి.సుబ్రమణ్యం, మూడవ బహుమతిగా కర్నూలు చెందిన పి.అలిపిరకు బహుమతులు అందజేశారు. ఈ అవకాశాన్ని ప్రయా ణికులు ఉపయోగించు కోవలసినదిగా కోరారు.



ప్రయాణికులకు బహుమతులు అందిస్తున్న డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం శశిభూషణ్



సమావేశంలో మాట్లాడుతున్న గౌరు వెంకటరెడ్డి

ముస్లిములపై దాడులు పెరిగాయి

- శాసనమండలి మాజీ చైర్మన్ ఎండి షరీఫ్

ప్రజాశక్తి - నందికొట్కూరు

మైనార్టీలపై వైసీపీ ప్రభుత్వంలో దాడులు అధికమయ్యాయి అని రాబోయే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించాలని శాసనమండలి మాజీ చైర్మన్ ఎండి షరీఫ్ పేర్కొన్నారు. మంగళశారం నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో మాండ్ర శివానందరెడ్డి స్వగృహంలో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. షరీఫ్ మాట్లాడుతూ ముస్లింలంతా ఐక్యంగా వైసిపి వ్యతిరేకంగా ఓట్లు వేసి టిడిపిని గెలిపించాలని అన్నారు. నందికొట్కూరు ఇన్చార్జి గౌర్ వెంకట్ రెడ్డి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ముస్లింలకు రక్షణ ఉంటుందన్నారు. అనంతరం నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి శివానందరెడ్డి మాట్లాడుతూ ముస్లింలంతా ఏకతాటిగా టిడిపికి మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య, లాయర్ జాకీర్ హుస్సేన్, షకిల్ అహ్మద్, ముత్తుజావలి, ఎస్ఎండి జమీల్, రసూల్ ఖాన్, గని, లాడెన్, మాజీ సర్పంచ్ ఖలీల్ బేగ్, జయకర్, జి ఆర్ టీం రఫీ, జావీద్, సమీర్, యూసఫ్, నవాజ్, యూనుస్, తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరిస్తూ మున్సిపల్ కార్మికులు కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రాష్ట్ర సిఐటియు పిలుపుమేరకు నందికొట్కూరు పట్టణంలోని వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్, పార్కు నిర్వహణ సర్వీసులను నిలిపి వేస్తున్నట్టు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కిషోర్‌కు కార్మికులు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు మారెన్న, సర్వర్ ఖాన్, ఎలక్ట్రిషన్ చాంద్ భాష , ఎలక్ట్రిషన్ నాగరాజు, ఎలక్ట్రిషన్ శీను, మస్తాన్, శ్రీరాములు, వెంకటరమణ ,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక ప్రజాశక్తి



క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ప్యాపిలి

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక ప్రజాశక్తి పత్రిక అని జెడ్పిటిసి బోరెడ్డి శ్రీరామారెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, వైసిపి మండల కన్వీనర్ పోదొడ్డి కృష్ణమూర్తి, సచివాలయ మండల కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక అన్య రంగాల్లో తనదైన సరిలో వార్తా కథనాలు అందిస్తుందన్నారు. అలాంటి కోవలో ప్రజాశక్తి కథనాలను ఇష్టపడే వారిలో తాము ఉన్నామని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, మస్తాన్ ఖాన్,నిజాముద్దీన్,శ్రీనివాసులు, జింకల ప్రతాప్, జింకల శీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టిడిపి నాయకులు

ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా ప్రజల మందనలో పొందుతున్న పత్రిక ప్రజాశక్తి దినపత్రిక అని టీడీపీ నాయకులు గడ్డం అంకిరెడ్డి, రాంమోహన్ యాదవ్ అన్నారు. ప్రజాశక్తి నూతన క్యాలెండర్ను టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ప్రజా శక్తి దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకను వినిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంగనపల్లె మధు,చల్లా వీరా, మల్లి కార్జున,సుధాకర్ గుప్తా,కాంత్ రెడ్డి,ఎస్కె వలి,పెద్ద రామాంజి,శివ, సుంకన్న, శీను, సూరి,తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టిడిపి నాయకులు

ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం-ఆంధ్ర

- వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి



వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి ఆటల పోట్లను ప్రారంభిస్తున్న దశ్యం

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఆడదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుందని యువతకు ఇదొక వరం లాంటిదని వైసీపీ మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర రెడ్డి, ఎంపీడీవో గోపికృష్ణలు అన్నారు. మంగళవారం మండలంలోని తుమ్మలూరు ,జూటూరు గ్రామాలలో ఆడదాం ఆంధ్ర నిర్వహించారు. తుమ్మలూరులో వైసీపీ మండల అధ్యక్షులు జి రామ లింగేశ్వర రెడ్డి, ఎంపీడీవో గోపికృష్ణ, సర్పంచ్ వరప్రసాదరావు, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, జూటూరు గ్రామంలో ఎంపీడీవో గోపికృష్ణలు కబడ్డీ, వాలీబాల్, సెటిల్ ఆటలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి తాలూకా స్థాయిలో గెలిచిన వారికి,జిల్లా స్థాయిలో గెలిచిన వారికి ,రాష్ట్రస్థాయిలో గెలిచిన వారికి ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవా లన్నారు. రామలింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ పాములపాడు మండలం నుండి రాష్ట్రస్థాయికి యువత వెళ్లాలని మండల స్థాయి నుంచి గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి వారికి వెళ్లేందుకు ఆర్థికంగా వారికి కావలసిన అన్ని విధాలుగా సహకరిస్తామని చేస్తానన్నారు. తుమ్మలూరులో 25 జట్లకు టి షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి 2 కొండ వరలక్ష్మి, వైసిపి నాయకులు మద్దిలేటి, ఉపేంద్ర, జనార్ధన్, దర్గయ్య, ప్రత్యేక అధికారులు పణీశ్వర్ రెడ్డి, విమలమ్మ, పంచాయతీ కార్యదర్శులు పుల్లయ్య, కళ్యాణ్, ఫిజికల్ డైరెక్టర్లు నాగరాజు, సాయికృష్ణ, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ఆదేశాల మేరకు గత నెల 26 వ తేదీ నుండి జరుగుతున్న "ఆడుదాం ఆంధ్ర" సచివాలయ స్థాయి క్రీడల్లో భాగంగా మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏ.బి.యం పాలెం సచివాలయం పరిధిలోని టీమ్ 1 మరియు టీమ్ 3 మధ్య నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ను పట్టణ ప్రథమ పౌరులు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు కర్నూలు జిల్లా శాప్ కో– ఆర్డినేటర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి ,మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి ,మున్సిపల్ కమిషనర్ కిశోర్ కుమార్ విచ్చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా 1వ వార్డు కౌన్సిలర్ చిన్న రాజు,12 వ వార్డు కౌన్సిలర్ లాలు ప్రసాద్,10 వ వార్డు ఇంఛార్జి శ్రీనివాసులు , 13 వ వార్డు ఇంఛార్జి ప్రాతకోట రమేష్, వైఎస్సార్సీపీ పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి హాజరయ్యారు. కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేయాలని గొప్ప ఆలోచనతో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ఈ క్రీడలకు అంకురార్పణ చేశారని, ఈ అవకాశం ఉపయోగించుకొని క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపాలని, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడలకు నగదు పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతున్నారు అని చెప్పారు. తర్వాత ముఖ్య అతిథులను నిర్వాహక కమిటీ సభ్యులు సన్మానించారు. తదనంతరం అతిథులందరు ఇరు జట్లను పరిచయం చేసుకుని టాస్ వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆడదామా ఆంధ్ర నియోజకవర్గ ఇన్చార్జ్ డోరతి,గ్రౌండ్ ఇంఛార్జి జెసింత, ఫిజికల్ డైరెక్టర్ లు రియాజ్ భాషా, పద్మ లత, ఆసిఫ్, మున్సిపల్ డీ.పీ.ఓ ప్రసాద్, వార్డు అడ్మిన్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



పగిడ్యాల : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో, సర్పంచ్

పగిడ్యాల : గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు అని ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న అన్నారు. మంగళవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా ఖోఖో, క్రికెట్ క్రీడా పోటీలను ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్ పెరుమళ్ళ శేషన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు వారి క్రీడా ప్రతిభను కనపరిచేందుకు ఆడుదాం ఆంధ్ర పోటీలు మంచి గుర్తుకునిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి క్రీడాకారుడు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సర్పంచ్ పెరుమళ్ళ శేషన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేక వారి ప్రతిభ మరుగున పడిపోతుందని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగనన్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి జగనన్న క్రీడాకారులపై పెట్టుకున్న ఆశలను వమ్ చేయకుండా రాష్ట్రస్థాయిలో గెలిచి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలపై మక్కువ ఉన్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సిఎం జగనన్న సహకారంతో నియోజకవర్గంలో రెండు ఇండోర్ స్టేడియాలను నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, పిడిలు కష్ణ, శ్రీధర్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, క్రీడా శ్రీ తోకల పితాంబ రెడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

దున్నపోతుకు వినతులు..

5వ పేజీ తరువాయి.. రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మాజీ నాయకులు బి.రామరాజు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.మద్దులు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలు నాగరాణి, వివిధ సెంటర్ల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **మహానంది :** మహానంది లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు కోలాటం ఆడుతూ నిరసన తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ, జ్యోతి ఉషారాణి, గౌరీ, చండీ దేవి, మహేశ్వరి, పుష్పకళ, లక్ష్మి, ఖైరున్, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మె కొనసాగించారు. అంగన్‌వాడీలు మనోజ, బీబి, పద్మ, రాజ్యలక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు స్థానిక ఎంపీడీవో ఆఫీసు నుండి బస్టాండ్ సెంటర్ వరకు సైకిల్ తొక్కి నిరసన తెలిపారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకుడ ఎగద్దల సామెలు, టి.సోమన్న మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేభారాణి మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి కె.భాస్కర్, విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** తాసిల్దార్ కార్యాలయం నుండి అంగన్‌వాడీలు ర్యాలీగా బయలుదేరి సిఐటియు ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకుడు పి దావీదు, అంగన్వాడీ యూనియన్ సభ్యులు పద్మావతి, ప్రభావతి, లీలావతి, శ్రీదేవి, ఆయాలు పాల్గొన్నారు. **బనగానపల్లె :** అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు ప్రభుత్వం మండి వైఖరికి నిరసనగా దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, సభ్యులు మల్లేశ్వరి, మహేశ్వరి, వరలక్ష్మి, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** జగన్ ప్రభుత్వం కన్నా దున్నపోతు నయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. తహశీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం 22వ రోజు అంగన్వాడీల నిరసన సందర్భంగా అంగన్వాడీలు దున్నపోతుకు వినితపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దున్నపోతుకు తేడా ఏమీ లేదని మండిపడ్డారు. అంగన్వాడీ మహిళలు 22 రోజుల నుంచి రోడ్డున పడి ధర్నాలు దీక్షలు చేపట్టినప్పటికీ దున్నపోతుపై వాన కురిసినా పట్టణ టు సీఎం వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ





పాములపాడు : మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం ఆత్మకూరు : అర్ధనారీశ్వరి వేషధారుడికి వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీలు

కార్యక్రమంలో సాజిదా బేగం, రాములమ్మ, పద్మావతి, అనురాధ, వరలక్ష్మి, ప్రభావతి, నాగమణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా జగనన్న ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ, ఉద్యోగాల నుండి తొలగిస్తాం అని బెదిరిం చడం సరైంది కాదని హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జిసేబారాణి, సిఐటియు జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు అన్నారు. 22వ రోజు సమ్మెలో భాగంగా బేతంచర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు ఏర్పాటు చేసుకున్న శిబిరంలో చీరలతో ఉరి వేసుకునీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ంఅంగన్వాడీలు తమ సమ్మెకు స్వస్తి పలికి విధుల్లో చేరకపోతే తొలగిస్తామని నోటీసులు జారీ చేస్తామనాస్త్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు న్యాయమన్నారు. ఏది ఏమైనా అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా ఇలాగే కాలయాపన చేస్తే సమ్మెను భవిష్యత్తును ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు గుల్జార్బి ,నాగలక్ష్మి ,శోభారాణి, రా దాదేవి, అంజలీదేవి లక్ష్మీదేవి మేరీ రామ తులసి రమాదేవి రాజేశ్వరి నారాయణమ్మ వరలక్ష్మి సుబ్బలక్ష్మి శివలక్ష్మి మధురవాణి, శ్రీదేవి, మాణిక్య వీణ, సరస్వతి, మహాలక్ష్మి,



చాగలమర్రి: ఎద్దుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు



పాములపాడు : సమ్మె 22వ రోజు సందర్భంగా 22వ నంబర్ ఆకారంలో కూర్చున్న అంగన్‌వాడీలు

భారతి, విజయమని, విజయలక్ష్మి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **పాములపాడు:** సమ్మెలో భాగంగా అంగన్వాడీలు వినూత్నంగా నిరసన తెలిపారు. ఆర్టీసీ బస్సు అద్దాలు తుడిచి, అలాగే దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసనలు తెలిపారు. సమ్మె చేపట్టి 22 రోజులు కావడంతో 22 ఆకారంలో నిల్చొని నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, శ్రీలత, రవణమ్మ బాయ్, నాగమద్దమ్మ, నాగమణి, హేమలత అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెను విచ్చినం చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తే ఉద్యమ ఉధృతం చేస్తామని హెచ్చరించారు. **కొత్తపల్లి:** మండలంలో అంగన్వాడీలు సమ్మెలో భాగంగా దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి, జమ్మి చెట్టు దగ్గర పూజలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి హరిత లైసెమ్మ, నాగమణి, పద్మావతి, జయమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి: స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ సర్కిల్లో సిఐటియు నాయకులు పద్మావతి నాగమణి వై పద్మావతి సంజమ్మ వసంత ఏఐటీయూసీ నాయకురాలు చంద్రకళ వహీదా ఇందుమతిల ఆధ్వర్యంలో నిరవధికంగా చేస్తున్న నిరసన దీక్షలు మంగళవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడీలు సహాయకులు ఎద్దుకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వము 22 రోజుల నుంచి నిరసన దీక్షలు చేపడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలని అర్థ నారీశ్వరుని వేషధారణలో ఉన్న వ్యక్తికి అంగన్వాడీలు వినతిపత్రం అందించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మలు మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సుధారాణి, లక్ష్మి, ప్రియాంక, రవణమ్మ, అరుణ, సిఐటియు నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరవధిక సమ్మె 22వ రోజు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు చెవిలో పూలతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శ టి.శివరాం,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్బి,సుమలత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నాయకులు అక్బర్ బాషా, సిఐటియు నాయకులు సి.రాము,అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు యశోద,లక్ష్మీస్వరి, నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు **నందికొట్కూరు టౌన్ :** ఐసిడిఎస్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతి పత్రం సమర్పించారు. **జూపాడు బంగ్లా మండలంలో** ర్యాలీగా నిర్వహించి దున్నపోతుకు వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు వెంకటరమణమ్మ, ప్రసన్న, వ్యకాసం జిల్లా నాయకులు కర్ణ, సిఐటి యు నాయకురాలు మాట్లాడారు. **మిడుతూరులో** నిరవదిక సమ్మె కొనసాగించారు. నాయకులు లక్ష్మి కుమారి, సిఐటియు మండల కార్యదర్శి జి నాగమణి, సిఐటియు మండల అధ్యక్షులు లింగస్వామి, మండల సహాయ కార్యదర్శి బి వెంకట శివుడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఓబులేసు, బీఎస్పి నందికొట్కూర్ ఇన్చార్జి నాయకులు స్వాములు, ఎలీషా మాట్లాడారు.